

నీ కోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు..
అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు
- డా.బి.ఆర్.అంబేద్కర్


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com


**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900


సంపుటి : 1 | సంచిక : 55 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (15-8-2021) | పేజీలు : 5

/janaswaramNEWS /9642067900


## జగన్ పాలనపై ప్రజల్లో ఆందోళన పెరిగింది

### జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



**తూర్పు గోదావరి, (జనస్వరం) :** జగన్ రెడ్డి నాయకత్వంపై ప్రజల్లో ఆందోళన పెరిగింది. ప్రభుత్వంపై సర్వత్రా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఏ కార్యక్రమం చేపట్టినా గొంతు నొక్కే ప్రయత్నాలు తప్ప, సమస్యకు పరిష్కారం ఆలోచించాలన్న జ్ఞానం పాలక పక్షానికి కరవయ్యిందన్నారు. ముఖ్యంగా యువత భవిష్యత్తుపై బెంగతో ఉపాధి కోసం పక్క రాష్ట్రాలకు వలసపోతున్నారన్నారు.

మిగతా 2లో...

# సుసంపన్న భారత్ ఆవిష్కృతం కావాలి

### జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్

**అమరావతి, (జనస్వరం) :** దేశ ప్రజలకు వజ్రోత్సవ శుభాకాంక్షలు వజ్రోత్సవ స్వాతంత్ర్య వేడుక... భారతావనికి ఓ మధురమైన ఘట్టమని జనసేన అధ్యక్షులు పవవన్ కల్యాణ్ అన్నారు. భారత మాతకు స్వేచ్ఛా స్వాతంత్రాలు సిద్ధించినందుకు చారిత్రాత్మక గురుతుగా జరుపుకొంటున్న 75వ వేడుక అని అన్నారు. అమృతోత్సవ గీతిక, శతాబ్దాల పోరాట ఫలితం ఈ స్వాతంత్ర ఫలం, ఈ మహోత్కృష్టమైన రోజున మన దేశ స్వాతంత్ర సంగ్రామంలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ వారికి నీరాజనాలు సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఎన్నో అవాంతరాలను, మరెన్నో విలయాలను అధిగమిస్తూ మన దేశం విజయ ప్రస్థానాన్ని కొనసాగిస్తోందని తెలిపారు. ఎందరో మేధావులు, రాజనీతిజ్ఞులు, కవులు, కళాకారులు, కోట్లాది మంది కార్మిక కర్షకులను ఈ ప్రపంచానికి భరతమాత అందిస్తూనే ఉందన్నారు. ప్రాచీన విజ్ఞానం, వేద వేదాంగాలను ఈ విశ్వయవనికపై వెదజల్లుతూనే ఉందన్నారు. ప్రపంచంలో ఒక మహత్తరమైన శక్తిగా ఆవిర్భవించడానికి కృషి సలుపుతోందని తెలిపారు. వసుదైక కుటుంబానికి బాటలు వేస్తోందని, ఇంతటి తేజోమూర్తి అయిన భరతమాతకు ప్రణమిల్లుతున్నానని తెలిపారు. శతవార్షిక స్వాతంత్ర దినోత్సవం నాటికి నిరక్షరాస్యత, పేదరికం, సాంఘిక అసమానతలు లేని దేశంగా భారత్ ఆవిష్కృతమవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన సుసంపన్నమైన దేశంగా భారతావని విరాజిల్లాలన్నది నా ఆశ.. ఆకాంక్ష... ఈ వజ్రోత్సవ శుభవేళ జనసేన పార్టీ పక్షాన భారతీయులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.




పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాలు 2లో

జనసేన పార్టీ కువైట్ నాయకులు సేవలు అభినందనీయం 3లో

చేనేతకారుల బలోపేత లక్ష్యంగా జనసేన అడుగులు 4లో

మాడుగలలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం 5లో


## వైసీపీ, టీడీపీలది కపట ప్రేమ

### కొట్టే శ్రీహరి

**రాజాంపేట, (జనస్వరం) :** టీడీపీ ప్రభుత్వ హయంలో రాజంపేట నియోజకవర్గనంను రు.870 కోట్లతో అభివృద్ధి చేశారు అంటున్నారు. ఏమి అభివృద్ధి చేశారో దేనికి ఖర్చు పెట్టారో లెక్కలతో సహా ప్రజలకు బహిరంగంగా చెప్పలని టీడీపీ నాయకులను సూటిగా జనసేన నాయకులు కొట్టే శ్రీహరి అడిగారు. అలాగే వైసీపీ నాయకులు కూడ రాజంపేటకు నిధులు ఎంతమేర తెచ్చి ఈ రెండు సంవత్సరాలలో రాజంపేట అభివృద్ధికి ఏ మాత్రం కృషి చేశారో కూడా చెప్పాలి. కేవలం మీ రాజకీయ భవిష్యత్తుల కోసం



మీ వ్యక్తిగత ఆదాయాల కోసం పేపర్ స్టేట్ మెంట్ లు ఇచ్చుకోవడానికి తప్ప మీ రెండు పార్టీలు రాజంపేట అభివృద్ధికి చేసింది ఏమి లేదని ధ్వజమెత్తారు. మున్సిపాలిటీ మారిన రాజంపేట దిన దినాభివృద్ధి చెందిన ట్రాఫిక్ సమస్య రాజంపేటలో విపరీతంగా ఉంది. ఇంత వరకూ ఈ రెండు పార్టీలు రోడ్ల విస్తరణ సమస్య పరిష్కారం కోసం కృషి చేయడం లేదు. టీడీపీ, వైసీపీ పార్టీలను గెలిపిస్తున్న పాపానికి ఇక్కడ యుతకు ఉపాధి దొరక్క ఉపాధి కోసం దాదాపు 40 వేలమందికి పైగా రాజంపేట నుంచి వలసలు వెళ్లారు. రాయలసీమకు తలమానికం అయిన ఆల్విన్ పరిశ్రమ స్థానంలో ప్రత్యామ్యాయంగా పరిశ్రమ తీసుకరావడంలో ఘోరంగా వైఫల్యం చెందారు. ఆల్విన్ పరిశ్రమ అనేది ఈ రెండు పార్టీలు ఎన్నికల హామిగా ప్రజలకు

మిగతా 2లో...

## పాఠశాలలు కోవిడ్ నిబంధనలు తప్పక పాటించాలి



### బనగానపల్లె జనసేన నాయకులు

**బనగానపల్లె, (జనస్వరం) :** బనగానపల్లె పట్టణం లోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను కలిసి కోవిడ్ నిబంధనలు తప్పక పాటించాలని జనసేన పార్టీ నాయకులు భాస్కర్ వారికి తెలియజేయడం జరిగింది. సోమవారం నుండి పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న సందర్భంగా పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో పర్యటించి అక్కడ ఉన్న యాజమాన్యాలతో మాట్లాడుతూ స్కూల్స్ లలో పనిచేసే ప్రతి ఒక ఉపాధ్యాయుడు వ్యాక్సినేషన్ పూర్తి చేసుకుని ఉండాలని అలాగే పాఠశాలలో శానిటైజర్ లు ఏర్పాటు చేయాలని, ప్రతి స్కూల్ ముఖద్వారం దగ్గర ప్రతి విద్యార్థికి మాస్క్ లు తప్పనిసరి చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని పట్టణంలోని నెహ్రూ స్కూల్, శ్రీ చైతన్యస్కూల్, ఆక్సిలియం పాఠశాలల యాజమాన్యాలకు బనగానపల్లె జనసేన పార్టీ తర ఫున విజ్ఞప్తి చేయడం జరిగింది.

మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

## జగన్ పాలనపై ప్రజల్లో ఆందోళన పెరిగింది

చూపించి గెలిచక పట్టించుకోవడం యువతకు అండగా జాబ్ క్యాలెండర్ పై శాంతియుతంగా నిరసన తెలుపుదామన్నా పోలీసుల అండతో ఇబ్బంది పెట్టాలని చూసిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని ఆర్ధికలోటు వేధిస్తోందని, వేలకోట్లు ఎటువెళ్లిపోతున్నాయో ఎవరికీ తెలియదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అర్ధిక స్థితి గాడి తప్పి ఉందనే విషయం దేశమంతటా తెలిసిందన్నారు. గురువారం రాజమండ్రిలో రూరల్ నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం స్వీకరించిన కార్యకర్తలకు బీమా పత్రాలు, ఐడీ కార్డులతో కూడిన కిట్లను నాదెండ్ల మనోహర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ జిల్లా జనసేన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి ఎంతో ఇష్టమైన కార్యక్రమం క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం. అటువంటి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లిన కార్యకర్తలను అభినందించడం మన ప్రధమ కర్తవ్యం. ఒకవైపు కరోనా మహమ్మారి విబృంభిస్తున్నా పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పార్టీ కోసం గ్రామ, మండల స్థాయిలో పనిచేస్తున్న కార్యకర్తలకు ప్రమాదం జరిగినప్పుడు దేశ, విదేశాల్లో ఉన్న పార్టీ సానుభూతి పరులు స్పందించి బాధిత కుటుంబాలను ఆర్ధికంగా ఆదుకుంటున్నారు. అటువంటి గొప్ప మనసు కలిగిన వ్యక్తులు పార్టీలో చాలా మంది ఉన్నారు. వారందరి స్ఫూర్తితోనే కియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రూపొందించాం. దేశంలో చాలా పార్టీలే ఉన్నాయి. 15 నుంచి 20 ఏళ్లు పాలించిన పార్టీలు ఉన్నాయి. కానీ ఏ పార్టీ చేయని విధంగా కార్యకర్తలకు ప్రమాద బీమా రూ. 5 లక్షలు ఇస్తున్న ఏకైక పార్టీ మాత్రం జనసేన పార్టీయే. అటువంటి పార్టీ కోసం ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకొని క్రియాశీలక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. కార్యక్రమం ప్రారంభించిన నాలుగునెలల్లోనే లక్షకు పైగా సభ్యత్వాలు నమోదయ్యాయి. వాటిని మరింత పెరిగేలా అందరం కృషి చేయాలి. పార్టీ కోసం కష్టపడే ఏ కార్యకర్తకు అన్యాయం జరిగే పరిస్థితి ఉండదని" హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మేడా గురుదత్ ప్రసాద్, డి.ఎమ్. ఆర్.శేఖర్, పి.సరోజ, అత్తి సత్యనారాయణ, పోలిశెట్టి చంద్రశేఖర్, శ్రీమర్రెడ్డి శ్రీనివాస్, బండారు శ్రీనివాస్, పాటంసెట్టి సూర్యచంద్ర, వై.శ్రీనివాస్, బొడపాటి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ, టీడీపీలది కపట ప్రేమ

లేదు. రాజంపేట ప్రజలు కేవలం గల్ఫ్ దేశల మీదే ఆధారపడి జీవిస్తున్నారు. అధికారాన్ని రెండు పార్టీ నాయకులు అనుభవించారు, అనుభిస్తున్నారు, కానీ 1000 సంవత్సరాల అన్నమయ్య కాలిబాటను పునరుద్ధరించుకోలేని స్థితిలో వున్నారు. దీనిని అభివృద్ధి చేస్తే దాదాపు 45 కిలోమీటర్లు దూరం తిరుమల కొండకు తగ్గుతుంది. చెయ్యేరులో నీటి నిలువ కోసం చెక్ డ్యామ్ లు నిర్మిస్తాం అన్నారు. ఆ మాట నీటి మూటలాగ తయారయ్యింది. చిన్న వర్షానికి కూడా రాజంపేట నదిని తలపిస్తుంది. రాజంపేలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా వుంది. మురికినీరు ఎక్కడకి పోవాలో తెలియక రోడ్లపైన ప్రవహిస్తుంది. రాజంపేటలోని కూరగాయల మార్కెట్ ను మోడల్ మార్కెట్ ను చేస్తాం అని చెప్పి 5 సంవత్సరాలు అయింది. ఆ మాటను ఈ నాయకులు గాలికి వదిలేశారు. రాజంపేటలో అభివృద్ధి నిల్ సమస్యలు మాత్రం ఫుల్‌గా వున్నాయి. కావున రాజంపేట ప్రజలు ఇప్పటికైనా టీడీపీ, వైసీపీ నాయకులు నియోజకవర్గానికి చేస్తున్న మోసాన్ని గమనించి వీళ్లకు రాజకీయ సమాధి కట్టాలని నియోజకవర్గ ప్రజలను కోరుతున్నానన్నారు.

## పాఠశాలలు కోవిడ్ నిబంధనలు తప్పక పాటించాలి

ఆయా పాఠశాలల యాజమాన్యాలు స్పందిస్తూ తాము పూర్తిస్థాయిలో కోవిడ్ నిబంధనలు పాటిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు అజిత్, అల్లాబకాస్, విక్రమ్, జనార్ధన్, మధు, ప్రశాంత్, రాము, మహేష్, వెంకటేష్, సింహాద్రి, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

### జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ వారి ఆధ్వర్యంలో

# పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాలు

**5వ రోజు సేవా కార్యక్రమాలు**



పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా 30 రోజులు 30ప్రాంతాలలో 30 సేవా కార్యక్రమాలు 5వ రోజు కార్యక్రమం గుంటూరులో జరిగింది. అట్టడుగు వర్గాల మహిళల అభ్యున్నతే జనసేన లక్ష్యంగా సహాయం చేయడం జరిగింది. జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ గౌరవ సభ్యులు కుక్కంటి సుబ్రహ్మణ్యం దాతృత్వంతో గుంటూరు నగరంలోని హౌసింగ్ బోర్డు సీతమ్మ కాలనీలో గుడిసెల్లో నివసిస్తున్న సంచార జాతులకి నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ నాయూబ్ కమాల్, రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయ బాబు, జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకులు చింతా రేణుకా రాజు చేతులమీదుగా పంపిణీ చేశారు. వడ్రాణం మార్కండేయ బాబు మాట్లాడుతూ నిరుపేద మహిళలకు అండగా ఉండేందుకు జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయని, ఈ సందర్భంగా అధ్యక్షులు రామచంద్ర నాయక్, ఉపాధ్యక్షులు పగడాల అంజన్ కుమార్, నాయకులు కంచన శ్రీకాంత్, మాదాసు నరసింహ, దండు చంద్రశేఖర్, మోహన్, కుక్కంటి సుబ్రహ్మణ్యంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన శ్రేణులు తుంగా వినోద్, బాలు, భూపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**6వ రోజు సేవా కార్యక్రమాలు**



జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా 30రోజులు 30ప్రాంతాలలో 30 సేవా కార్యక్రమాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. అట్టడుగు వర్గాల మహిళల అభ్యున్నతే జనసేన పార్టీ లక్ష్యం ధ్యేయం. జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ గౌరవ సభ్యులు పుప్పాల భాస్కర్ దాతృత్వంతో కుప్పాల వైష్ణవి జన్మదిన శుభ సందర్భంగా అనంతపురం జిల్లాకు చెందిన జన సైనికుడు నరేష్ కు పదివేల రూపాయలు ఆర్ధిక సహాయం చేయబడినది. అఖిల భారత చిరంజీవి యువత అనంతపురం జిల్లా అధ్యక్షుడు భవాని రవికుమార్ మాట్లాడుతూ నిరుపేద జనసైనికుడికి అండగా ఉండేందుకు, జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ వారు చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయని, ఈ సందర్భంగా అధ్యక్షులు రామచంద్ర నాయక్, ఉపాధ్యక్షులు పగడాల అంజన్ కుమార్, నాయకులు కంచన శ్రీకాంత్, మాదాసు నరసింహ, దండు చంద్రశేఖర్, మోహన్, కుప్పాల భాస్కర్‌కి అభినందనలు తెలిపారు. కువైట్ వాళ్ళు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు కొనసాగించాలని జిల్లా నాయకులు కొనియాడారు. జయరాం రెడ్డి నరేష్‌కు సాయం చేయడం అభినందనీయమని, తాను జనసేన పార్టీ బలోపేతం కోసం సోషల్ మీడియా వేదికగా పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగేంద్ర, జనసేన జిల్లా నాయకులు బాబు రావు, ఎస్కేయూ రమణ, ఈశ్వర్, రామ్ చరణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు హుస్సేన్, చోటు, విజయ్, కృష్ణ, సిద్ధు, పాములాయి రామాంజనేయులు, హరీష్, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

**8వ రోజు సేవా కార్యక్రమాలు**



జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలో భాగంగా 8వ రోజు రేణిగుంటలోని అభయక్షేత్రంలో 200 మందికి పలుకూరి విజయభాస్కర్ దాతగా అన్నదాన వితరణ కార్యక్రమం జరిగింది. కరోనా సమయంలో అభయక్షేత్రంలోని అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు అభయక్షేత్రం నిర్వాహకురాలు తస్లీమా హర్షం వ్యక్తం చేశారు. అలాగే వారు మాట్లాడుతూ జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ వారు చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయని, ఈ సందర్భంగా అధ్యక్షులు రామచంద్ర నాయక్, ఉపాధ్యక్షులు పగడాల అంజన్ కుమార్, నాయకులు కంచన శ్రీకాంత్, శ్రీ మాదాసు నరసింహ, దండు చంద్రశేఖర్, మోహన్, కుప్పాల భాస్కర్‌కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన నాయకులు మర్రి రెడ్డిప్రసాద్, నగిరి పాటి మహేష్ బాబు పాల్గొన్నారు.

**9వ రోజు సేవా కార్యక్రమాలు**



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు మాసోత్సవాలలో భాగంగా జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ ఆధ్వర్యంలో సభ్యులు కోడిదేల ముద్దుకృష్ణ సహకారంతో కడప నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్, కడప జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పంధ్రా రంజిత్ కుమార్ చేతుల మీదుగా గత కొన్ని రోజుల క్రితం కరోనా బారిన పడి కోలుకున్న జర్నలిస్ట్ నరసయ్యకి పదివేల రూపాయల ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం కరోనా బారినపడి కరోనా మహమ్మారితో పోరాడి కోలుకోని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రముఖ కడప జర్నలిస్టు నరసయ్యకి జనసేన ఎన్నారై సేవాసమితి ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సంస్థ సభ్యులు కొడిదెల ముద్దుకృష్ణ పదివేల రూపాయల ఆర్ధిక సహాయం చేయడానికి ముందుకు రావడం చాలా సంతోషం. 3 సంవత్సరాలుగా 30 రోజులు 30 ప్రాంతాలు 30 సేవా కార్యక్రమాలు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తూ బడుగు బలహీన వర్గాల వారికీ, పేద ప్రజానీకానికి, వృద్ధులకు, నిరుపేద అభాగ్యులకే, కాకుండా సమాజం కోసం, ప్రజా సమస్యల పట్ల బాధ్యత వహిస్తున్నటువంటి జర్నలిస్టులకు కూడా అండగా నిలబడడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలే శివ, పత్తి విస్సు, సుండుపల్లి రాజా, తోట సుమన్, పుత్తా రాజు, పవన్ కుమార్, నాగరాజు, మిరియాల అనిల్, పవన్, మహమ్మద్, గోపాల్ నాయక్, పాల్గొన్నారు.

**10వ రోజు సేవా కార్యక్రమాలు**



జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలో భాగంగా 10వ రోజు రైల్వే కోడూరు ఎస్ ఆర్ కాలనీలో 13 కుటుంబాలకు బట్టలు పంపిణీ చేశారు. ఎస్ ఆర్ కాలనీ వాసులు మాట్లాడుతూ మాలాంటి పేద మహిళలను గుర్తించి మాకు ఈ బట్టలు పంపిణీ చేసిన రాముకి జనసేన ఎన్నారై సేవా సమితి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. స్థానిక జనసేన నాయకులు మాట్లా డుతూ జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ వారు చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయని, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొండేటి భాస్కర్, చోడిశెట్టి మణి తదితర జనసైనికులు పాల్గొన్నారు.

**11వ రోజు సేవా కార్యక్రమాలు**



జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలో భాగంగా 11వ రోజు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో 50 మంది మహిళలకు నిత్యావసర సరుకులు అందించారు. జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ గౌరవ సభ్యులు జంగా మూర్తి దాతృత్వంతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో నిరుపేద మహిళలకు ఉచితంగా పంచదార, పోతిన మహేష్ మాట్లాడుతూ నిరుపేద మహిళలకు అండగా ఉండేందుకు జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయని, ఈ సందర్భంగా అధ్యక్షులు రామచంద్ర నాయక్, ఉపాధ్యక్షులు పగడాల అంజన్ కుమార్, కంచన శ్రీకాంత్, మాదాసు నరసింహ, దండు చంద్రశేఖర్, జంగా మూర్తిలకు తన అభినందనలు తెలిపారు.

## విగ్రహాలను ధ్వంసం చేయడం దారుణం

### జనసేన నాయకులు జయరాం



**జలుమూరు, (జనస్వరం) :** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం జలుమూరు మండలం శ్రీముఖలింగం సమీపంలో ఉన్న కరకవలస కొండపై పద్మనాభ కొండపై విగ్రహాలు ధ్వంసం చేయడంపై పరిశీలనకు వచ్చిన జనసేన నేతలను, అభిమానులను పోలీసులు అడ్డుకోవడంపై తీవ్రంగా ఖండిస్తున్నామని నరసన్నపేట నియోజకవర్గం జనసేనప్రతినిధి, జయరాం ఆవేదన వ్యక్తపరిచారు. కొండపై జరిగిన దుర్ఘటనలు చూసేందుకు సంఘటనా స్థలానికి వచ్చిన మమ్మల్ని, కొండపైకి వెళ్లకుండా అడ్డుకోవడం చాలా దృరదృష్టకరమని జయరాం ఆందోళన వ్యక్తపరిచారు. ఇటువంటి దుర్మార్గ, అరాచక ఘటనలు జరుగుతుంటే, పోలీసులు కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నం చేయడం విచారకరమని ఆవేదన చెందారు. ఇటువంటి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రతీ పౌరుడు, గమనించాలని జయరాం కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు, కోమనాపల్లి, ముఖలింగం కార్యకర్తలు, జలుమూరు మండలం అందవరం ఎంపిటిసి అభ్యర్థి, తిరుపతిరావు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుడు కుటుంబానికి ఆర్థిక సాయం



**మదనపల్లి, (జనస్వరం) :** చేనేత కార్మికుడు సాపల నారాయణ చేనేత దినోత్సవం రోజు ఆర్థిక కారణముచే ఆత్మహత్య చేసుకున్నాడు. అతని కి భార్య లక్ష్మీదేవి కూతురు భారతి, కొడుకు సుబ్రహ్మణ్యం కలరు. వారికి జనసేన పార్టీ తరపున రాయలసీమ కో-కన్వీనర్ గంగారావు రామదాసుచౌదరి రూ 10000 జనసేన పార్టీ తరుపున ఆర్థిక సహా యం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారికి ధైర్యం చెప్పి ప్రభుత్వం తరపున ఇల్లు, 10 లక్షలు ఇవ్వమని బలంగా పోరా టం చేస్తామని, మృతుడు నారాయణకి డబ్బు ఇవ్వవలసింటే ఇవ్వా లని, భాకి దారులు కుటుంబాన్ని బలవంతం చేయవద్దని ఈ సంద ర్భంగా వేడుకొంటున్నామన్నారు. ఈ కార్యక్రమములో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శులు దారం అనిత, జంగాల శివరాం, రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శుడు అడపా సురేంద్ర జనసేన కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ



**శింగనమల, (జనస్వరం) :** జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ ఆదేశాల మేరకు శింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని శ్రీ వీర భద్ర స్వామి దేవాలయంలో జనసేన పార్టీ క్రియా శీలక సభ్యత్వ కిట్లు పంపిని చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్రమ శిక్షణ విభాగం వైస్ ఛైర్మన్ పీ. పద్మావతి, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్ర, జిల్లా కార్యదర్శి చొప్ప చంద్ర శేఖర్, జిల్లా సంయుక్త కార్య దర్శులు బీ. పురుషోత్తం రెడ్డి, డీకే జయమ్మ, నగర నాయకులు పీ.బాబు రావుకు సన్మానం కార్యక్రమం నియోజక వర్గం నాయకులు సాకే మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగినది. జనసేన నాయకులు మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కార్యకర్తల సంక్షేమం కొరకు, ఇంతవరకు ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా ప్రమాద భీమా చేసారని సామాన్యులు సంక్షేమమే ధ్యేయంగా జనసేన పార్టీ మండల, గ్రామ స్థాయిలలో కమీటిలను నిర్ణయించి వచ్చే ఎన్నికలలో అధికారంలోకి రావడమే ధ్యేయంగా పని చేస్తోందని తెలిపారు.

# చేనేతకారుల బలోపేత లక్ష్యంగా జనసేన అడుగులు



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** ఇటీవలే జనసేన పార్టీ ప్రకటించిన చేనేత వికాస్ రాష్ట్ర కమిటీలో ఎమ్మిగనూరు నియోజకవర్గం తరపున రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కాసా.రవి ప్రకాష్ని జనసేన పార్టీ కార్యాలయం నందు మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత వికాస్ కార్యదర్శి కాసా.రవి ప్రకాష్ మాట్లాడుతూ తనను నమ్మి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోవడం పట్ల జనసేన అధినేత పవన్ కళ్యాణ్కి, నియోజకవర్గ ఇంఛార్జ్ రేఖా గౌడ్కి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా తనకి ఇచ్చిన ఈ బాధ్యతని చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. అనంతరం జనసేన పార్టీ మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్, జనసేన వెంకట్, రషీద్ మాట్లాడుతూ ఇంత వరకు ఏ ప్రభుత్వాన్ని చూసినా చేనేత కార్మికులను కేవలం ఓట్ బ్యాంక్ కొరకే వాడుకున్నారని, చేనేతలకు గుర్తింపు ఇచ్చిన ఏకైక పార్టీ జనసేన అని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో, తిమ్మప్ప, వాసు, రమేష్, వీరేష్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు ఆర్థిక సాయం



**వెదురుకుప్పం, (జనస్వరం) :** వెదురుకుప్పం మండలం వెదురుకుప్పం ఈస్ట్ గ్రామంలో భర్తను పోగొట్టుకున్న నిరుపేద మహిళలు మీనా, చంద్రకళలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని నియోజకవర్గం జనసేన నాయకులు యుగంధర్ పొన్న గారు తెలియజేసారు. నిరుపేదలకు జనసేన పార్టీ అన్ని వేళలా అండగా నిలబతుందని తెలిపారు. అలాగే వారి పిల్లల చదువు విషయంలో, వారు ఉన్నత స్థాయికి వెళ్లేంత వరకు చేదోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో కూడా మేలు చేయడంలో జనసేన పార్టీ ముందుంటుందని తెలిపారు. చిన్న వయసులోనే భర్తను పోగొట్టుకోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ తరపున కుటుంబానికి పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కార్యదర్శి కోలారు వెంకటేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తారని తెలిపారు. కష్టం ఎక్కడ ఉంటుందో అక్కడ జనసేన పార్టీ ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు లోకనాథం నాయుడు, సమన్వయ కర్తలు కోనేరు బాలాజీ రెడ్డి, రాఘవ, మండల అధ్యక్షులు పురుషోత్తం, నాయకులు మహేష్, సాయి కుమార్ గ్రామస్తులు తదితురులు పాల్గొన్నారు.

### జనసేన పార్టీ కువైట్ వారి ఆధ్వర్యంలో

## 10వ రోజు సేవా కార్యక్రమాలు



**నెల్లూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ కువైట్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు మాసోత్సవాలలో భాగంగా 10వ రోజు నెల్లూరు జిల్లా నెల్లూరు పట్టణంలో జనసేన పార్టీ కువైట్ సభ్యుడు ధరణి నాగరాయల్ సహకారంతో నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది. వారు మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఈ సంవత్సరం ఆయన వేడుకల్ని నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు తలపెట్టబోతున్నామని జనసేన పార్టీ కువైట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి టోని బాబు ముఖ్య అతిథిగా రాగా జనసేన నాయకులు చిన్న జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

## జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ వారి ఆధ్వర్యంలో

**7వ రోజు సేవా కార్యక్రమాలు**



కడప (జనస్వరం) : జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలో భాగంగా 7వ రోజు బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్లలో జరిగింది. నిరంతరం జనసేన పార్టీ కోసం కష్టపడుతూ, జనసేన పార్టీ సిద్దాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న జనసైనికుడు నందకిశోర్ రోడ్డు ప్రమాదంలో కాలు దెబ్బతిన్నది. జనసేన పార్టీ తరుపున జనసేన ఎన్నారై సేవా సమితి గౌరవ సభ్యులు చీర్ల మల్లికార్జున్ దాతృత్వంతో నంద కిషోర్ కు రూ. 10,000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కమీటీ సభ్యులు, స్థానిక జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ వారు చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయని, ఈ సందర్భంగా అధ్యక్షులు రామచంద్ర నాయక్, ఉపాధ్యక్షులు పగడాల అంజన్ కుమార్, నాయకులు కంచన శ్రీకాంత్, మాదాసు నరసింహ, దండు చంద్రశేఖర్కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవనాశి ఈశ్వర్ రెడ్డి, గిరి ప్రసాద్, శీన0శెట్టి లక్ష్మయ్య, నరసింహా తదితర జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

**9వ రోజు సేవా కార్యక్రమాలు**



**గూడూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ కువైట్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వారోత్సవాలలో భాగంగా 9వ రోజు నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ కువైట్ జనసైనికుడు చెన్నూరు సుబ్రమణ్యం సహకారంతో అనాథ పిల్లలకు, పేద మహిళలకు నూతన వస్త్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా ఉపాధక్షుడు తీగల చంద్రశేఖర్, జిల్లా నాయకులు చిన్నా, వెంకటరమణ, రాధమ్మ, గూడురు వెంకటేశ్వర్లు, జనసైనికులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి జనసేన నాయకులకు జనసేన పార్టీ కువైట్ తరుపున ధన్యవాదాలు తెలిపారు.

# మాడుగలలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

## పార్టీలోకి 200 మంది చేరిక

**మాడుగుల, (జనస్వరం) :** జనసేన పార్టీ మాడుగుల నియోజకవర్గ ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకరరావు, రాష్ట్ర కార్యదర్శులు బోడ పాటి శివదత్, దుర్గా ప్రశాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివ శంకర రావు మాట్లాడుతూ ఆధ్వర్యంలో పార్టీ యొక్క సిద్ధాంతాలు, పార్టీ పార్టీ విధి విధానాలు ప్రజలకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మాడుగుల నియోజకవర్గ జనసైనికుల పనితీరు అద్భుతంగా ఉందని, కార్యకర్తలు కలిసికట్టుగా కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం అనేది కేవలం జనసేన లోనే జరుగుతుందన్నారు. ఆశయాలతో పార్టీని మోసే జనసైనికులు పవన్ కళ్యాణ్‌కే సొంతం అని చెప్పారు. దేశవ్యాప్తంగా ఎన్నో పార్టీలు ఉన్నా సరే జీరో బడ్జెట్ పాలిటిక్స్ అనేది కలగానే మిగిలిపోయిందని, కానీ పవన్ కళ్యాణ్ దానిని సాధ్యం చేసి చూపించారని పునర్ఘటించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శులు శివదత్, ప్రశాంతి మాట్లాడుతూ క్రింది స్థాయి నుండి వచ్చిన వారిని పవన్ కళ్యాణ్ గుర్తించి పదవులు ఇచ్చారని, ఇది కేవలం జనసేనలో మాత్రమే జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. నాలుగు మండలాల నుండి సుమారు 200 మంది పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శివ శంకరరావు సమక్షంలో జనసేనలో చేరారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి నాయకులు వబ్బిన శ్రీకాంత్, శ్రీమతి పార్వతీ, మాడుగుల నియోజకవర్గ ముఖ్య నాయకులు బోయిదాపు కిరణ్, జి.వి మూర్తి, గట్టా రామారావు, దయా యాదవ్, గుమ్మడి శ్రీరామ్, నాగరాజు, త్రినాధ్, యాళ్ల ప్రసాద్, గుమ్మడి సంతోష్, భాను నాలుగు మండలాల జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



# ప్రహరి గోడ నిర్మించాలి

**పత్తికొండ, (జనస్వరం) :** నియోజకవర్గంలో పత్తికొండ మండలంలో, గ్రామాలలో పత్తికొండ టౌన్‌లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లు జనాలు ఎప్పుడు రద్దీగా ఉన్నటువంటి ప్రదేశాలలో అంబేద్కర్ సర్కిల్ నందు, పోలీస్ స్టేషన్ ఎదుట, స్టేట్ బ్యాంక్ ఎదురుగా, గుత్తి రోడ్ నందు, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లకు చుట్టూ కంచె లేదా ప్రహరి గోడ నిర్మించాలని కరెంట్ ఏడీఏ పత్తికొండ జనసేన పార్టీ నాయకులు సీ.రాజశేఖర్ కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం సీ. రాజశేఖర్ మాట్లాడుతూ రద్దీగా ఉండే ప్రాంతాలలో ఇలా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఉంటే జనాలకు, జంతువులకు, ప్రాణ హాని జరిగితే మీరే పూర్తి బాధ్యత వహించాలని ఉంటుందని ఏడీఏకి తెలియజేయడం జరిగింది. అలాగే ఏడీఏ మాట్లాడుతూ వాటిపై వెంటనే దర్యాప్తు చేసి సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేశారు. జనసేన నాయకులు మాట్లాడుతూ అలా చేయనిలేని పక్షంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కరెంట్ ఆఫీస్ దగ్గర నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు, ఇస్మాయిల్, యువరాజ్, తిమ్మప్ప, అనిల్, చాంద్ భాషా, నూర్ భాషా తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ చేస్తున్నారు



**కోటబొమ్మాళి, (జనస్వరం) :** జలుమూరు మండలం నుండి కోటబొ మ్మాళి ప్రాంతానికి అక్రమంగా ఇసుకని తరలిస్తున్న భారీ వాహనాలను ఆడుకున్నారు సెబ్ పోలీసులు. ఈ సంఘటనపై నరసన్నపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు జయరాం స్పందిస్తూ మా నియోజకవర్గంలో ఎప్పటి నుండో ఇసుక అక్రమ దందా నడుస్తున్నా, పాలకవర్గం చూసి చూడనట్టు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నింటా పారదర్శక పరిపాలన అంటూ మాయమాటలు చెప్తూ ప్రజల్ని మభ్య పెడుతూ వెనుకవైపు నుండి ఇటువంటి అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నారని, సామాన్యులకు దొరకని ఇసుక, ఇలాంటి అక్రమా ర్కులకు విచ్చలవిడిగా లభించడం శోచనీయమన్నారు. కేవలం నరసన్న పేట నియోజకవర్గంలో మాత్రమే కాకుండా జిల్లాలో చాలా ప్రదేశాల నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా అధికారులు చూసి చూడ నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇటువంటి వారిపై చర్యలు తీసుకుంటు న్నారని, పూర్తిస్థాయిలో ఈ ఇసుక మాఫియాపై పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిపై త్వరలో జనసేన పార్టీ తరపున జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేయనున్నట్టు తెలి పారు. అమాయక ప్రజల్ని ఎవరూ ఎక్కువ కాలం మోసం చేయలేరని, ప్రభుత్వ అండతో నియోజకవర్గంలో జరుగుతున్న అనేక అక్రమాలను త్వరలోనే వెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నాలు తాము చేపడుతున్నట్టు తెలిపారు. అడ్డూ అదుపూ లేకుండా విపరీతంగా ఇలా ఇసుకని తరలిస్తూ ఉంటే భవిష్యత్తులో మన జీవనాధారమైన అనేక నదీపరివాహకాల ఉనికి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని జయరాం గారు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా ఈ ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న సెబ్ పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు తెలిపారు.

# ప్రమాదకర పరిస్థితిలో పులిగడ్డ ఆక్వాడేట్ ?

## జనసేన పార్టీ నాయకులు రాయపూడి వేణుగోపాల్ రావు



**అవనిగడ్డ, (జనస్వరం) :** మండల పరిధిలోని పులిగడ్డ వద్ద ఉన్నా ఆక్వాడేట్ ప్రస్తుతం ప్రమాదకర పరిస్థిలో ఉన్నది. ప్రకాశం బ్యారేజీ నుండి వచ్చే నీరు ఆక్వాడేట్ కు ఉన్న లీకులు ద్వారా రేవు ద్వారా సముద్రంలో కలుస్తున్నాయి. గతంలో దివిసీమను దివ్యసీమగా మార్చటం కోసం సుమారు లక్ష ఎకరాలుకు నీరు అందించటం కోసం ఆక్వాడేట్ క్రింద 3 తొట్టిలు ద్వారా పంట కాల్వలకు నీరు అందిస్తు న్నారు. దివిసీమ మొత్తం సాగు నీరు గానీ, త్రాగు నీరు గానీ ఈ తొట్టిలు ద్వారా మనకు వస్తున్నాయి. దీనికి రెండు వైపులా 2 లాక్ లు ఉన్నాయి. ప్రస్తుతం ఆక్వాడేట్ కు లీకులు ఏర్పడి ఆ లీకులు ద్వారా రైతులకు ఉపయోగపడే సాగు నీరు, త్రాగు నీరు కళ్ళ ముందు సముద్రం పాలు అవుతున్నాయి.

ఈ ఆక్వాడేట్ కు ఉన్న లాక్ లకు కూడ సరి అయిన మరమ్మత్తులు చేయక పోవుట వలన వీటి ద్వారా కూడా నీరు సముద్రంలో కలుస్తున్నది. ఒక ప్రక్కన తీరప్రాంత రైతులకు నీరు అందక, నారు మడులు, వేద చల్లిన వరి పొలాలు ఎండకు నీరు లేక ఎండిపోతున్నాయి. వర్షాలు కూడ లేకపోవుట వలన కాల్వ నీరు మీద రైతులు ఆశతో ఎదురు చూస్తూ ఉంటే, ఈ ఆక్వాడేట్ మరమ్మత్తులు లేక నీరు సముద్రంలో కలవటం చాలా బాధకరం.

కాల్వలు నీరు ఆపినప్పుడు ప్రభుత్వం మరమ్మత్తు లకు డబ్బు లు మంజూరు చేయక పోవటం, అధికారులు ఈ మరమ్మత్తులు విషయంలో నిర్లక్ష్యం చేయటం ఈ పరిస్థితి ఏర్పడినది. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టు కొనే విధంగా ప్రస్తుత పరిస్థితి ఉన్నది. ఒక పక్క రైతులు నీరు అందక ఇబ్బంది పడుతుంటే, పాలకులు గానీ, అధికారులు గానీ పట్టించుకోక పోవటం బాధా కరం. అధికారులు, పాలకులు పట్టించుకోకపోతే రైతులతో కలిసి ప్రజా ఉద్యమం చేస్తాము అని జనసేన పార్టీ ద్వారా మేము డిమాండ్ చేస్తున్నామన్నారు.

## మానవత్వం చాటుకున్న గుడివాడ జనసైనికులు

**గుడివాడ, (జనస్వరం) :** కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణ పేదఎరుక పాడు గ్రామంలో ఎవరూ లేని అవ్వ చనిపోవడంతో జనసైనికులకు తెలియజేయగా వెంటనే స్పందించి ఆ మృతదేహానికి జనసైనికులు అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సంద ర్భంగా జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ (ఆర్‌కే) మాట్లాడుతూ పేదఎరుకపాడు గ్రామంలో కొన్ని ఏళ్లుగా అనేక ఇళ్లల్లో పని చేసుకుంటూ జీవిస్తున్న దాసిన సత్యమ్మ కరోనా మహమ్మారి వల్ల పనులు లేక తినటానికి తిండి లేక అనారోగ్యంతో మరణించడం జరి గింది. జనసైనికులు ద్వారా ఈ సమాచారం తెలుసుకుని ఆ అమ్మకి అంతక్రియలు చేయడం జరిగిందని తెలియజేసినారు. ఇటువంటి నిరాశ్రయులకు రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలు ఏర్పాటు చేసి అనా థలను ఆదుకోవాలని తెలియజేసినారు. అలాగే ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మానవతా హృదయంతో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. మా నాయకుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గుడివాడ పట్టణంలో అనేక సేవా కార్యక్రమం చేసుకుంటూ ప్రజలకు దగ్గరగా ఉండి వారి సమస్యలు తీరుస్తున్నామని, ప్రజల పక్షాన నిలబడే పార్టీ కేవలం జనసేన పార్టీ మాత్రమే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అయ్యప్ప, చరణ్, జగదీష్, మహమ్మద్ హుస్సేన్, సంఘ సంస్కర్త రామిశెట్టి మురళి తదితురులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ తొలగించాలి

**ఖమ్మం, (జనస్వరం) :** ఖమ్మం జిల్లా, రఘునాథ పాలెం మండలం, కామంచికల్ గ్రామంలో డంపింగ్ యార్డ్ లో చెత్తను వేయడం వల్ల గ్రామంలో మనుషులకు, జంతువులకు అనేక రోగాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకొని 24 రోజుల నుంచి వంట వార్పు కార్యక్రమాలు, రిలే నిరాహార దీక్షలతో గ్రామస్తులు నిరసన తెలియజేయడం జరిగింది. ఇందులో భాగంగా జనసేన పార్టీ ఈ దీక్షకు సంఘీభావం తెలియజేయడమే కాకుండా దీక్షలో గ్రామస్తులతో కలిసి జనసేన పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్ నిరసనలో పాల్గొనడం జరిగింది. నాలుగు సంవత్సరాల నుంచి ఇబ్బందులు పడుతున్నటు వంటి మూడు గ్రామాల యొక్క సమస్యలను పరిష్కారం జరిగే దిశగా జనసేన పార్టీ రైతులకు అండగా ఉంటుందని చెప్పడం జరిగింది.


జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుం టున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl